# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 28 ఫిబ్రవరి 2024


## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**చక్రాయపేట,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**



గండి అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మండలంలోని మారెళ్ళ మడక గ్రామ పంచాయతీలో ఉండేటువంటి పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ దేవస్థానం నందు రూ. 14 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి వాటిని మంగళవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు పరిశీలించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగే అభివృద్ధి పనులన్నీ పరిశీలించారు వచ్చే నెలలో రాష్ట్ర యుఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు విచ్చేయునున్నారు అప్పటిలోగా గండి అభివృద్ధి సనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆలయ ఈవో ముకుంద రెడ్డి చైర్మన్ కృష్ణ తేజలకు ఆయన హెచ్చరించారు అనంతరం గండి ఆంజనేయస్వామి నీ దర్శించుకున్నారు అర్చకులు జిల్లా కలెక్టర్కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పులివేందుల ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి ఆలయ సిడ్డంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఇండియన్ మిలిటరి కాలేజికి రాజుపాళెం విద్యార్థి

**రాజుపాళెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



డెహ్రాడూన్‌లోని ప్రతిష్టాత్మక రాష్ట్రీయ ఇండియన్ మిలిటరి కాలేజికి వైఎస్సార్ జిల్లా రాజుపాళెం మండల విద్యార్థి సంబటూరు వీర ప్రజాపతి రెడ్డి ఎంపికయ్యాడు. మండలం లోని అరకట వేముల గ్రామ రైతు కుటుం బానికి చెందిన వీర ప్రజాప్రతిరెడ్డి ప్రొద్దుటూరు దొరసానిపల్లెలోని గోపికృష్ణ సెంట్రల్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ కాలేజీలో దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 33 సీట్లకు నిర్వ హించిన పరీక్షలకు వేలాది మంది హాజరు కాగా అందులో 21 మంది మాత్రమే విజయం సాధించారు. ఈ సంధర్భంగా వీర ప్రజాపతిరెడ్డి మాట్లాడుతూ తన అబ్బా, జేజీ సంబటూరు వీరారెడ్డి, అరుణమ్మ తనను ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించడం వల్లనే ఆర్ఐఎంసీ ప్రవేశ పరీక్ష కోసం బద్వేల్ రెండ్ల సుబ్బారెడ్డి, హైదరాబాద్ కొడాలి రాముల వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకొని పట్టుదలగా చదివి ఎంపికయ్యానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వీర ప్రజాపతిరెడ్డి ఎంపిక కావడంతో అతని తల్లిదండ్రులు రమణారెడ్డి, ఉమా నాగేశ్వరి, తాత, అవ్వ, అన్నపురెడ్డి రాఘవరెడ్డి, తులసమ్మ సంతోషం వ్యక్తం చేశారు.

# అయోమయంలో జమ్మలమడుగు రాజకీయం



- ముంచుకొస్తున్న సార్వత్రిక ఎన్నికలు
- ఖరారు కాని ప్రధాన పార్టీల అభ్యర్థులు
- ప్రచార పర్వంలో సుధీర్, భూపేష్ ముందంజ
- వీరికి టికెట్ వస్తుందో రాదోనని ఆందోళన
- సందిగ్ధంలో జమ్మలమడుగు ప్రజానీకం..

**జమ్మలమడుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

జమ్మలమడుగు రాజకీయం అయోమయంలో పడింది. సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులు ఎవరన్నది ఇప్పటికీ తేల్చలేదు. జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్‌ను ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరికి కేటాయిస్తాయోనని ప్రజలు సందిగ్ధంలో ఉన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 4 విడతలుగా అధ్యక్షులను ప్రకటించినా జమ్మలమడుగు పేరును మాత్రం ప్రస్తావించలేదు. తెదేపా 94 మంది అభ్యర్థులను ప్రకటించినప్పటికీ వాటిలో కూడా జమ్మలమడుగు పేరు లేకపోవడంతో స్థానికులు అయోమయంలో పడ్డారు. ఇక్కడేమో వైసీపీ తరుపున ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తనకే టికెట్ అన్న ధైర్యంతో దేవగుడి భూపేష్‌రెడ్డి తానే బరిలో నిలుచుంటానని ఊరూరు తిరిగి ప్రచారం చేసుకుంటున్నారు. వీరిద్దరి పేర్లు ఖరారు చేయడానికి రెండు పార్టీల అధిష్టానాలు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నాయి.

**జోరుగా ఊపందుకున్న ఊహాగానాలు..**

జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రధాన పార్టీలు ప్రకటించకపోవడంతో ప్రజల్లో ఊహాగానాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ తరుపున సుధీర్‌రెడ్డికి కాకుండా వైఎస్ కుటుంబం నుంచి ఎవరో ఒకరిని బరిలోకి దించుతారేమోనన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లో నెలకొంది. అందుకే జమ్మలమడుగు టికెట్‌ను మరింత ఆలస్యం చేస్తున్నారన్న వాదన బలంగా వినిపి స్తోంది. తెదేపా తరుపున నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా భూపేష్‌రెడ్డి కొనసాగు తున్నప్పటికీ తెదేపా బీజేపీ పొత్తులో భాగంగా జమ్మలమడుగు సీటును బీజేపీకి కేటాయిస్తారేమోనన్న ఊహాగానాలు కూడా ప్రజల్లో వినిపిస్తోంది. అదే జరిగితే బీజేపీలో కీలకంగా వ్యవహరిస్తున్న దేవగుడి ఆదినారాయణరెడ్డికి సీటు ఖరారు కావచ్చని బీజేపీ వర్గాలు ఆశాభావంతో ఉన్నారు. టీడీపీ ప్రకటించిన 91 పేర్లలో జమ్మలమడుగు పేరు లేకపోవడానికి అదే కారణమై ఉండొచ్చని ప్రజలు భావిస్తున్నారు.

**ఎవరి ప్రయత్నాలు వారివి...**

ఇదిలా ఉండగా జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు జోరుగా చేస్తున్నారు. తెదేపా తరుపున భూపేష్‌రెడ్డి తన అభ్యర్థిత్వాన్ని నిలుపుకోవడానికి బలంగా పోరాడుతున్నారు. ప్రజల్లో చురుగ్గా తిరగడమే కాకుండా తన తండ్రి దేవగుడి నారాయణరెడ్డి తనకున్న పరిచయాలను ఉపయోగించి భూపేష్ టికెట్ ఖరారు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. అదే పరిస్థితిలో బీజేపీ-టీడీపీ పొత్తులో భాగంగా జమ్మలమడుగు సీటును బీజేపికి వదలాలని, తాను మరోసారి సత్తా నిలుపుకోవాలని దేవగుడి ఆదినారాయణరెడ్డి సైతం పావులు కదుపుతున్నాడు. బాబాయ్, అబ్బాయ్ మధ్య జరుగుతున్న ఈ అంతర్గత పోరులో టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# రాయచోటిలో తెలుగుదేశం జెండా ఎగరాలి

## రాంప్రసాద్‌రెడ్డికి సూచించిన చంద్రబాబునాయుడు

**రాయచోటిటౌన్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**

రాయచోటిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి సూచించారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాంప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా చంద్రబాబు నాయుడును కలిశారు. టికెట్ కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాయచోటిలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయకేతనంతో విజయవాడకు రావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సంపూర్ణ మద్దతు పొంది విజయకేతనం ఎగరవేయాలని అన్నారు. రాయచోటి ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కలపుకొని పోవాలని అందరి సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర రాజధాని అమరావతి స్థిరంగా ఎలా ఉందో అన్నమయ్య జిల్లా కూడా అలాగే ఉంటుందని తెలిపారు. వైసిపి నాయకుల తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

**రాంప్రసాద్‌రెడ్డి విజయాన్ని కృషి చేయాలి**

రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేయాలని టిడిపి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబును మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రసాద్‌బాబు రాంప్రసాద్‌రెడ్డిల చేతుల మీదుగా కలిపారు.



# కోదండరాముని సన్నిధిలో

# రాజ్యసభసభ్యుడు రఘునాద్‌రెడ్డి

**ఒంటిమిట్ట ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

స్థానిక కోదండరామాలయాన్ని మంగళవారం ఉదయ ం రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాద్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రావన్‌కుమార్‌లు స్వాగతం పలికి ఆలయ మార్యాదలు చేశారు. ఈసందర్భంగా రఘునాద్‌రెడ్డి స్వామి వారని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరంతీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈసందర్భంగ ఆయన మట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకుఆలయ సమీపంలో నిత్య ఆన్నదాన కేంద్రాన్ని తమ సోంత నిదులతో నిర్మించేందుకు మేము సిద్దంగా ఉన్నమని దీనిపై ఇదివరకే టిటిడి బోర్డు వారికి వినతి పత్రం కుడా ఆందజేసినట్లుతెలిపారు. వారి నుండి ఆనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఆనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తా మన్నారు. ఆలయ ఆభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి,రాజంపేట వైకాపా నాయకుడు యెగీశ్వర్‌రెడ్డి, రఘురాం రెడ్డి మండల నాయకులు కట్టా,నారాయణ, టక్కోలి శివారెడ్డి, వెంకటరెడ్డి, రాజేశ్వరీరెడ్డి, విజయ బాస్కర్‌రెడ్డి, షేక్ ఆజంతుల్లా,ఎంపిటిసి నారాయణరెడ్డి, టిటిడి ఆదికారులు పాల్గోన్నారు.



చంద్రబాబుకు సమక్షంలో ఏకమైన రాంప్రసాద్‌రెడ్డి, ప్రసాద్‌బాబు



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మండిపల్లి

# జగన్‌రెడ్డి రాజకీయ లబ్దికే ఆడుదాం ఆంధ్రా



**రాయచోటి, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**

ఆంధ్రరాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలతో ఇవాళ మన క్రీడాకారులను కూడా వదలని పరిస్థితి ఏర్పడిందని అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆరోపించారు. రాయచోటిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం రంజీ జట్టుకి కెప్టెన్ హనుమ విహారి కూడా ఇవాళ ఈ ప్రభుత్వ ఆరాచకాలు భరించలేక రాజీనామా చేస్తున్నానని చెప్పి భవిష్యత్తులో కూడా నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఆడనని చెప్పి బహిరంగంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారంటే ఈ సైకో ప్రభుత్వం చివరికి క్రీడాకారులను కూడా వదలట్లేదు అనేదానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. వైకాపా ప్రభుత్వంలో క్రీడాకారులను ప్రోత్సహించిన పాపాన పోలేదన్నారు. సొంత టాలెంట్‌పై ఎదిగిన క్రీడాకారులే స్వార్థ రాజకీయాల కోసం వైకాపా నాయకుని కుమారుడి కోసం ఒక బంగారరు భవిష్యత్తుగా ఆంధ్ర రాష్ట్ర పరువు నిలబెట్టే వ్యక్తి గా హనుమ విహారి లాంటి ఒక ఒక ఉత్తమమమైనటువంటి క్రీడాకారుడిని తొలగించడం నిజంగా ఇది చాలా సిగ్గుచేటుగా భావిస్తున్నామని అన్నారు. జగన్‌రెడ్డి పరిపాలనలో క్రీడా వ్యవస్థను నీరుగా తీర్చారని, క్రీడాభివృద్ధికి వైకాపా పరిపాలనలో చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర యువతలో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువైందని, రానున్న ఎన్నికలలో లబ్ది పొందడానికి ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్‌రెడ్డి సరికొత్త ప్రచార ఆర్భాటం చేశారనారన్నారు. అందులోను నాసిరకం క్రీడా వస్తువులను ఉయోగించారని ఆయన ఎద్దేవ చేశారు. వైకాపా ప్రభుత్వం క్రీడాకారరుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని, ఇప్పటికే పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేసి రాష్ట్రంలో నిరుద్యోగం పెంచారన్నారు. క్రికెట్ కెప్టెన్ హనుమా విహారిపై వైకాపా నేతల వ్యాఖ్యల అర్థరహితం, తక్షణమే క్షమాపణలు చెప్పి తిరిగి అతనికి కెప్టెన్ బాధ్యతలు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, సర్పంచ్ నాగార్జున ఆచారి, నాగభూషణం నాయుడు, రాజా నాయుడు, బాలకృష్ణ, దుర్గం ఆంజినేయులు, బాలయ్య పాల్గొన్నారు.

# వైసిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అనడంలో సందేహం లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ంలో భాగ గా ఎమ్మెల్యే రాచ౯మల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాఘవేంద్రా రెడ్డిలు ప్రతి ఇంటికి వెల్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ సంధభ్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 12వ వార్డులో 80శాతం ముస్లిం కుటుంబాలు ఉన్నాయని,ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని బాహాటంగా చెప్పడం సంతోషంగా ఉందన్నారు. గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని వార్డుల లాగే ఆదరాభిమానం చూపిస్తున్నారని పేర్కొన్నారు. మంచి పాలన అందించనప్పుడు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్పుడు వారి కష్ట సుఖాలు పాలు పంచుకున్నప్పుడు ఇలాంటి ఆదరణ దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా స్థానిక నాయకులు మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్‌ను ఆయన అభినందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో 12వ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా 21కోట్ల 35లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాలలో జమ చేశామన్నారు. మున్సిపల్ నిధుల కింద ఒక కోటి 20లక్షలతో అభివృద్ధి పనులు చేసి మౌళిక వసతులు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి గడపకు జగనన్నా సంక్షేమం స్థానిక నాయకత్వం నిత్యం ప్రజలతో మమేకమై ఉన్నారని తెలిపారు. అందుకే ఈ వార్డులో ప్రజల నుండి అత్యంత ఆదరణ లభిస్తోందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, షేక్ కమాల్ బాష, మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కొనసాగుతోన్న భూకబ్జాల పరంపర



**ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో భూ కబ్జాల పర్వం కొనసాగుతోంది. అంతా మా ఇష్టం అనే పదాలకు నిలువెత్తు నిదర్శనంగా కొంత మంది రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులకు సహకరిస్తూ భూ రికార్డులు మాయం చేశారనే ఆరోపణలున్నాయి. అధికారి అండతో రెవెన్యూ శాఖలో అవినీతి పరాకాష్టకు చేరుకుంది. రాత్రికి రాత్రే భూరికార్డులు తారుమారవుతున్నాయనే విమర్శ లున్నాయి. భూములున్నోడు లేనోడవుతున్నాడు. సెంటు భూమి లేనోడు భూస్వామి అవుతున్నాడు. ఆధారాలు లేకపోయినా రికార్డులు మార్చేస్తున్నారు. కొందరు రెవెన్యూ అధికారులు స్వామి భక్తి చాటు కుంటున్నారు. కనీసం డీ ఫారా లుండవు, రిజిష్టరులో పేర్లుండవు. రిజిస్టరులో పేర్లు నమోదు చేసు కుంటూ ఆ డీకేటిలో బోగస్ పాసు పుస్తకాలలో పేర్లు నమోదు చేయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో చేరి పోతు న్నాయి. కొన్నేళ్లుగా అనుభవంలో ఉండి తెల్లారే సరికి ఎందరో సెంటు భూమి లేని పేదోళ్లవుతున్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్‌లోని రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి మండలాల్లో ఈ వ్యవహారం జోరుగా సాగుతోంది. గతంలో ఉన్న తహసీల్దార్లు విధుల్లో ఉన్నప్పుడు ఈ భూదందాకు తెరలేపినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తహసీల్దార్లు బదిలీ అయినప్పటికీ మ్యానువల్‌లో కింది స్థాయి సిబ్బంది ఈ తంతు కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికార పార్టీకి ఏక పక్షంగా ఉన్న రెండు మండలాల్లో ఈ అడ్డగోలు తనం ఎక్కు వగా ఉంది. అవినీతి పంపకాలలో తేడాలు వచ్చిన చోట్ల లుకలుకలు బయట పడుతున్నాయి. ఆనోటా, ఈ నోటా ఇలాంటి అక్రమాలు బయట పడుతున్నాయి. డీకేటీ భూములకు పట్టాలు కావాలంటే అసైన్‌మెంట్ జరగాలి. డీకేటీ భూములను ఎమ్మెల్యే అధ్యక్షతన కమిటీ ద్వారా భూములు పంచాలి. ఆ భూములను వడబోయాలి. నిబంధనల మేరకు 1.50 ఎకరాలు ఒక్కో లబ్ధిదారునికి ఇవ్వాలి. కానీ రాత్రికిరాత్రే నకిలీ పత్రాలు పాసుపుస్తకాలు సృష్టిస్తున్నారు. ఎప్పుడో రిటైర్ అయిన కొందరు తహసీల్దార్లతో సంతకాలు సృష్టిస్తూ ఈ దందా కొనసాగిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇవన్నీ బోగస్ అని తెలిసి అయినా అధికార పార్టీ అండదండలతో ఉన్నోళ్లకు అప్పనంగా ప్రభుత్వ భూములను పంచేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఇతరులకు సెంటు భూమి అందడం లేదు. కొంత మంది అధికారులు తక్కువ కాలంలోనే కోటీశ్వరులు అవుతున్నారు. పతిపక్ష రాజకీయాలు పార్టీ నేతలు సైతం కొన్ని భూముల్లో భాగ స్వాములుగా ఉన్నారని తెలుస్తోంది. ప్రజలలో కొరవడిన చైతన్యం నిజమైన లబ్ధిదారులకు భయం, పాలకుల నిర్లక్ష్యం వెరసి భూ భకాసురుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. దశాబ్దాల క్రితం ఉపాధ్యా యులకు కాలనీలు కేటాయించినా మండలంలో భూములనే కాజేస్తున్నారంటే కబ్జాల పర్వం ఏ స్థాయిలో చేరు కుందో అర్థం చేసుకోవచ్చు. మిలిటరీ ఉద్యోగుల భూములు సైతం ఆక్రమణలకు గురవుతున్నాయి. పుల్లంపేట మండలంలోని వత్తలూరు పంచాయతీలో అధికంగా భూములు ఆక్రమిస్తున్నట్లు విమర్శ లున్నాయి. కొందరు బడా బాబులు గుట్టలు, కొండల్ని సైతం చదును చేసి రికార్డులు సృష్టిస్తున్నారు. తిరుపతి, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉన్న వారికి ఇక్కడ ప్రభుత్వ భూములున్నా యంటే భూ ఆక్రమణల్లో పార దర్శకతకు ఏ స్థాయిలో పాతర వేశారో అర్థం అవుతోంది. కొందరు నిజాయితీ అధికారులు వీటిని వెలికి తీయాలని ప్రయత్నిస్తే అర్థంతరంగా బదిలీ వేటు వేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఏది ఏమైనా ప్రభుత్వ ఆక్రమిత భూములపై లోతైన విచారణ చేపట్టి జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకొని నిజమైన నిరుపేదలకు, అర్హులకు భూములు పంచే విధంగా చొరవ చూపాలని నియోజకవర్గ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ అభయం.. పేదలకు కాంగ్రెస్ వరం



**వేంపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

ఇందిరమ్మ అభయం పథకం.. పేదలకు, మహిళలకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన వరం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. సోమవారం అనంతపురంలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం సభలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఇందిరమ్మ అభయం పథకం చారిత్రాత్మకమని, దేశంలోనే మొదటిసారి ఏపీలో ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రతి నెలా రూ.5వేలు ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ మొత్తం మహిళ ఖాతాకు జమ అవుతుం దన్నారు. ఏ పేద కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బం దులకు గురికాకూడదన్నదే ఈ పథకం సదు ద్దేశ్యమన్నారు. వైకాపా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు కలిపినా ఇందిరమ్మ అభయం పథకానికి సాటిరావన్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ఇందిరమ్మ అభయం ముందు బలాదూర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**పాత పెన్షన్ అమలు చేసే వారికే తమ మద్దతు**
**యుటిఎఫ్ నాయకులు**

2లో

**పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసిన మైనార్టీ నాయకులు**

2లో

## పాత పెన్షన్ అమలు చేసే వారికే తమ మద్దతు



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధా నాన్ని ఎవరు అమలు చేసేవారికే తాము మద్దతు పలక నున్నట్లు యుటిఎఫ్ నేతలు మంగళ వారం రాజంపేట ఓట్ ఫర్ ఓపియస్ కర పత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ సిపియస్, జిపియస్ అమలు చేస్తే ఉద్యోగులు ఎంత నష్టపోతారో కరపత్రాల్లో వివరించామని చెప్పా రు. స్వార్థపూరిత రాజకీయాలతో ఉద్యోగులను ఇబ్బంది పెట్టాలని చూడటం సరికా దన్నారు. తమ పట్ల నిరంకుశంగా వ్యవహరించేవారు ఇబ్బందులు పడక తప్ప దని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సి లర్ చెంగల్‌రాజు, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రమణమూర్తి, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, నాగేంద్రకుమార్, వినోద్, పలువురు మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పక పాటించాలి

### ఆర్‌డిఓ మోహన్‌రావు



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు పోలీసులు సన్నద్ధం కావాలని రాజం పేట ఆర్‌డిఓ మోహన్‌రావు కోరారు. స్థానిక జిఎంసి క్లబ్‌లో సబ్‌డివిజనల్ స్థాయి పోలీసులతో ప్రత్యేక సమావేశంలో డిఎస్‌పి వి.యన్.కె. చైతన్యతో కలిసి ఆర్‌డిఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసులు పని చేయాల్సి ఉం టుందని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎక్కడ ఏమి జరుగు తుందో నిశితంగా పరిశీలించాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీ సుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. గత ఎన్నికల రికార్డులను పరిశీలించి ఏయే చోట సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయో గుర్తించాలన్నారు. ప్రతి పోలీసు తప్పని సరిగా నేమ్ బోర్డు ధరించి విధుల్లో పాల్గొనాలన్నారు. డిఎస్‌పి మాట్లా డుతూ సబ్ డివిజన్‌లోని పోలీసులు, ఎస్‌ఐలు, సిఐలో తమకు అప్పగించిన ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో పరిస్థితులు గమనించి అర్బన్ సిఐ మద్దయా ఆచారి, రూరల్ సిఐ మంజునాథరెడ్డి, మన్నూరు సిఐ రవీంద్ర, సబ్‌డివిజన్‌లోని ఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు.

## ఏరులై పారుతున్న మద్యం




యర్రగుంట్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

యర్రగుంట్లలోని స్థానిక కడప రోడ్డులో ఉన్న కిరణ్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం వారు ఉదయం 11గంటల నుండి మద్యం అమ్మాలని నిబం ధనలు ఉన్న కూడ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 6గంటల నుంచే మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ ప్రజల బలహీనతను వాడుకుంటూ సొమ్ము చేసుకుంటు న్నారు. ఇంత జరుగుతున్న కిరణ్ బార్‌కు కూతవేటు దూరంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఉన్న కూడ ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తూ ఉండటం ప్రజలకు ఆశ్చ ర్యానికి గురి చేస్తుంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

## మార్చి 1న పశువుల సంత బస్టాండు గేటు వేలం

రామాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామాపురంలో పశువుల సంత బస్టాండు గేటు సంబం ధించి 2024-25 సంవత్సరంలో వసూలు హక్కు కల్పించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు రామాపురం పశువుల సంత జరుగు స్థలం వద్దకు రామాపురం పంచాయతీ విస్తీర్ణ అధికారి ఉషారాణి ఆధ్వర్యంలో సంత వేలం పాట జరుగుతుందని నల్లగుట్టపల్లి పంచాయతీ సెక్రటరీ విమలకుమారి తెలి పారు. రూ.2.50లక్షలు బస్టాండు గేటుకు రూ.50వేలు మండల రెవెన్యూ అధికారి తో సాల్విన్ సర్టిఫికెట్లు పొంది వేలం పాట వద్దకు సర్టిఫికెట్‌ను తీసుకు రావాలన్నారు. పాట దారులకు పాట నిలిచిన వెంటనే మొత్తం అక్కడ చెల్లిం చాలన్నారు. సదరు మొత్తాన్ని చెల్లించకపోయినా వారి ధరావత్తు తిరిగి చెల్లిం చడం జరగదన్నారు. పాటదారుడు స్టాంప్ డ్యూటీ చట్టం మేరకు ఐదు శాతం స్టాంప్ డ్యూటీ పైకం చెల్లించి అగ్రిమెంటు చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## ఎన్‌జీవో హోం ఎదుట నిరసన




కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

చలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగులు వెళ్లనీయకుండా పోలీ సులు అడ్డుకోవడం సరైన విధానం కాదని జేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులు, కన్వీనర్ డి.రవికుమార్‌లు అన్నారు. పోలీసు తీరుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏపీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.వి. శివారెడ్డి పిలుపు మేరకు మంగళవారం కడప ఎన్‌జీవో హోం ఎదుట నిరసన ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు తిమ్మారెడ్డి, వెంకటరెడ్డి, శీను, రాజు, నాగార్జున, బాల పుల్లయ్య, మోహన్‌రెడ్డి, చిన్నయ్య, సైలేశ్వర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గౌరీవాసన్, రత్నం, రామ సుబ్బారెడ్డి, పద్మజా, జ్యోతి, పద్మనాభరావు, ఎస్.వి.లక్ష్మీ, ఫ్లోరెన్స్, పద్మలత పాల్గొన్నారు.

## సనాతన ధర్మము-ధర్మాచరణము అంశంపై ప్రవచనములు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మార్చి 1, 2, 3వ తేదీలలో అనగా శుక్ర, శని, ఆదివారములలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జ్యోతిష్య భాస్కర, పురాణ రత్నాకర, "శ్రీమాన్ గద్దమణుగు తేజస్వి శర్మ" గారి ఆధ్వర్యంలో "సనాతన ధర్మము-ధర్మాచరణము అనే అంశంపై విశేష ప్రవచనములు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారి శాల నందు జరుగునని ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మార్చి 3న పల్స్ పోలియో వ్యాక్సినేషన్



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం ఏఎన్ఎం, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, వాలంటీర్స్‌కు "పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 3వ తేది పల్స్ పోలియో కార్యక్రమం ఉందని, అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని, ఈ పల్స్ పోలియో కార్యక్రమం గురించి వ్యాక్సి నేటర్స్‌కు శిక్షణా ఇస్తున్నామని, పట్టణ పరిధిలో 102 బూతులు ఏర్పాటుచేసి ప్రతి బూతులో 4వ్యాక్సినేటర్స్ ద్వారా పోలియో చుక్కలు వేసా రని, పోలియో చుక్కలు వేయించుకోవడం వలన అంగవైకల్యం రాకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉండవచ్చని కావున తల్లిదండ్రులు అందరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నజీర్, హిమ బిందు, మౌనిక, దినేష్, అలీం, భరత్ నారాయణ, పూజిత, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంక టేశ్వర్లు, రూట్ సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



ఖాజీపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధిష్టానం మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను ప్రకటించిన సందర్భంగా ఆయన స్వగృ హంలో ఖాజీపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ కార్య దర్శి కమళాపురం షేక్ ఫరూక్ ఆహ్మద్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసి అభినందించారు. అనంతరం శాలువా కప్పి పూల మాలలతో సత్కరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైని కుడిలాగ కష్టపడి ప్రజలతో మమేకమై పుట్టా సుధాకర్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన గెలుపుకోసం అహర్నిశలు కృషి చేస్తా మని మైనార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కేఎస్ నూరుల్లా, కొత్తపల్లి ఖాజా మొహీద్దీన్, కేఎస్ షఫీవుల్లా, డాక్టర్ ఆసీఫ్, సీఆర్ బాష పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి : భూపేష్



ముద్దనూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు ఎర్రగుంట్ల, ముద్ద నూరు, కొండాపురం మండలాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలతో డోర్ టూ డోర్ శంఖారావం అవగాహన సదస్సును జమ్మలమడుగు నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరవేసేలా, పథకాలను వివరిస్తూ రాబోయే 50 రోజులు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిల పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డోర్ టూ డోర్ శంఖారావం కిట్స్‌ను పంపిణి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాల క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగురాలిపై జాలి చూపండి సారూ..



ముద్దనూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో 5వ వార్డులో నివాసం ఉంటున్న షేక్ మస్తాన్ బీ అనే వికలాంగురాలికి ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేసింది. ఇంటి నిర్మాణం కోసం గృహనిర్మాణ శాఖ అధికారులు కేవలం 10బస్తాలు సిమెంట్ అందజేశారు. ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన ప్రభుత్వం నుంచి బిల్లు రాకపోవడంతో ఇంటి నిర్మాణం ఆపేసినట్టు తెలిపారు. అనంతరం ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంటికోసం పలుసార్లు అధికారుల చుట్టూ తిరిగినట్లు ఆమె తెలిపారు. అయితే ముద్దనూరు సచివాలయంలో విధులు నిర్వహించే ఓ అధికారిణి ఆశ్రయించగా మీ పేరు మీద కాకుండా మీ కుటుంబ సభ్యుల పేరు మీద ధరఖాస్తు చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఇళ్ల మంజూరు చేస్తానని 3000 రూపాయలు డబ్బు తీసుకొని, పని పూర్తియిన వెంటనే మరి కొంత ఇవ్వాల్సినట్లు చెప్పారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరం పూర్తయిన అనేకసార్లు సచివాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని, ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. తన వద్దనే కాక మరి కొంతమంది లబ్దిదారుల వద్ద డబ్బు తీసుకొని తిప్పుకుం టు న్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేసి ఇంటి నిర్మాణానికి సహకరించాలని వేడుకుంటున్నారు.

## ఎంపిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన రఘునాథ్‌రెడ్డి

ఒంటిమిట్ట ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండల ఎంపిపి జనార్ధన్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మంగళవారం రాజ్యసభ సభ్యులు మేడా రఘు నాద్‌రెడ్డి పరా మర్శించారు. మంటపంపల్లి లోని ఎంపిపి నివాసానికి వెళ్ళి తల్లి, సోదరునితో మట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణు గోపాల్‌రెడ్డి, యెగేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, టక్కోలి శివారెడ్డి, రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

## తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం శివచంద్రకు తగదు

### కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తనపై కొత్తపల్లె కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి ఐపీ పెట్టాడన్న వ్యక్తి గత విమర్శలు చేయడం తగదని కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ దువ్వూరు మండలం ఎర్రబల్లె గ్రామానికి చెందిన చిన్న ఓబుల్‌రెడ్డి కుటుం బానికి చెందిన వాడిని అని తెలిపారు. మా అబ్బకు గతంలో 300 ఎకరాలు భూమి ఉండేదని, దాణధర్మాలు, వ్యవసాయంలో నష్టాల వల్ల కొంతవరకు భూములు కోల్పోయామని తెలిపారు. అనంతరం తన తండ్రి కొంతమేర నష్ట పోయారని వివరించారు. తాను రాజకీయాలలో సంపాదించింది ఏమి లేదని భూ ములు పోగొట్టుకున్నదే ఎక్కువగా ఉందని తాను ఏనాడు అవినీతికి పాల్పడలేదని తెలి పారు. తాను ఐపి పెట్టాడన్న శివచంద్ర వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిం చారు. తాను చేసిన అప్పులను వడ్డీతో సహా చెల్లించి తనకున్న ఒక ఇంటిని కృష్ణయ్య స్వామి ట్రస్టుకు విక్రయించానని తెలిపారు. అందులో వచ్చిన డబ్బులు అప్పులు చెల్లించగా మిగిలిన 3,80,000తో హైదరాబాదుకు పిల్లల చదువుల కోసం వెల్లడం జరిగిందన్నారు. అంతేకాని తాను ఎవరికి అప్పులు పెట్టి పోలేదని వివరించారు. కొత్తపల్లె సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుండి శివచంద్రారెడ్డి ఏమి చేస్తున్నాడో ప్రజలకు తెలుసు అన్నారు. కొత్తపల్లె పంచాయతీ పరిధిలో అప్రూ వల్‌కు లంచం లేనిదే అనుమతులు ఇవ్వడం లేదని విమర్శించారు. వైఎస్ కుటుం బం కోసం తన అన్న పేరు చెప్పుకొని తన అన్న కుటుంబానికి న్యాయం చేశారో సమధానం చెప్పాలన్నారు. నీ చుట్టుప్రక్కల ఉన్న వారి బినామి పేర్ల వే బిల్లుల తో అవినీతికి పాల్పడలేదా అని ప్రశ్నించారు. ఇతరులను విమర్శిం చేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. సమావేవంలో వైసిపి అధి కార ప్రతినిది పరిటాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్రం అన్ని రంగాలలో ఇలా అభివృద్ధి చేయాలని విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి యువనాయకులు నంద్యాల కొండారెడ్డిలు తెలి పారు. మంగళ వారం బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దు టూరు మండలం తాళ్లమాపురం పంచాయతీలోని మూలవారిపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను వారు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ మల్లికార్జున, జనసేన నాయకులు శివకుమార్, మాజీ ఎంపీటీసీ వెంటక సుబ్బ య్య, శివ, శ్రీనివాసులు, రాజేష్, దస్తగిరి,పెద్దదస్తగిరి, శిఖామణి, సహ దేవు డు, రఘురామిరెడ్డి, జనసేన సభ్యులు వెంకటేష్, సహదేవ్, అశోక్, కళ్యాణ్, లతీఫ్, కార్తిక్, మొద్దు కిరణ్, చుండూరు సాయి, ధీరజ్ పాల్గొన్నారు.

## తప్పుడు కేసులకు భయపడం

### టిడిపి నేతలు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వైసిపి నాయకులు చిన్నపాటి పంచాయతీ విశయంలో గోరంతను కొండంత చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం అన్నా క్యాంటీన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీకు చెందిన డాక్టర్ గౌస్ అతని కుమారులు ఆజంలకు మినర్వా టైర్స్ అమీర్ హంజా నాలుగు లక్షలు డబ్బులు బాకీ ఉండగా గతంలో పలుమార్లు వాయిదాలు వేస్తూ వచ్చాడని ఈ క్రమంలో సోమవారం పిలిచి మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఎటువంటి ఘర్శన జరగలేదన్నారు. సామరస్యంగా అతను రావడం మాట్లాడటం వెల్లడం జరిగిందన్నారు. రాజకీయ పరంగా ఎదుర్కోలేక ప్రజల్లె తెలుగుదేశం పార్టీ నాయకులకు వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక ఇలా అక్రమ కేసులు బనాయిం చేం దుకు ఉపక్రమించడం సబబు కాదని హితవు పలికారు. వైసీపీ నాయకుల మాట లు విని అధికారులు అక్రమ కేసులు బనాయిస్తే ప్రైవేట్ కేసులు వేస్తామని చెప్పా రు. రాబోవు ఎన్నికలలో టిడిపిదే అధికారం అని అప్పుడు తప్పు చేసిన ప్రతి వైసిపి నాయకుడు, అదికారులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



రామసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు ఇంటర్‌మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. రూట్ అధికారి విజయకుమార్, ఛీఫ్ సూపరిండెంట్ ఆఫీస్ డిపార్ట్‌మెంటు ఆఫీసర్లు ఎస్ఐ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ మాట్లాడుతూ వచ్చిన పత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరచినట్లు ఆయన పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది ప్రశ్నా పత్రాలను సీలు వేసి భద్రపరిచారు.

## మిట్స్ కరస్పాండెంట్‌కు ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం



కురబలకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరికు ఎక్సలెన్స్ అవార్డు ఇన్ ఎడ్యుకేషన్ సెక్టార్ అవార్డులను ప్రధానంచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డంప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అతిధి జాతీయ తెలుగు మాసపత్రిక దశాబ్ది వేడుల్లో అందుకొన్నట్లు తెలిపారు. కరస్పాండెంట్ డాక్టర్ విజయ భాస్కర్‌చౌదరి సాధించిన పరిశోదనలు, విద్య, ప్రమాణాలు, సాంకేతిక రంంలో చేసిన సేవలను గుర్తింపుకు ఈ అవార్డు ప్రధానంచేసినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ ఉన్నతి విద్యామండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఈడి కీర్తినాదేళ్ళ, విద్యార్థులు, సిబ్బంది కరస్పాండెంట్‌కు అభినందనలు తెలిపారు.

## బిజెపి యువమోర్చా కార్యవర్గంలో బుసిరెడ్డి మనోహర్



కాశినాయన మండలం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గంలో బుసిరెడ్డి మనో హర్ రెడ్డికు చోటు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు డిగా బుసిరెడ్డి మనోహర్ నెడ్డి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురం దేశ్వరి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ప్రత్యేక ఆహ్వానితులు పేర్లను ప్రకటించారు. అందులో కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి మనోహర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గులు గా నియమితు లయ్యారు. గతంలో అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవిపీ) కడప జిల్లా కన్వీనర్ గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనకు భార తీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి జిల్లా బిజేపి,యువమోర్చా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమం గా సిర్వహిస్తానని, సమస్యలపై నిపోరాడుతానని మనోహర్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం



వేంపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పులివెందుల నియో జకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. మం గళవారం స్థానిక బిడాలమిట్టలోని పలు ప్రాంతాలలో ఆయన బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాల గురించి, మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ఆయన వివరించారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందా లంటే టీడీపీతోనే సాధ్యమన్నారు. మైనార్టి వర్గాలతో పాటు ఇతర వర్గాలకు కూడా సమాన న్యాయం జరగాల ంటే టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేష్, మాజీ వక్ఫ్‌బోర్డు సభ్యులు దర్బార్, మైనార్టి కన్వీనరు తెలంగాణవలి, టీడీపీ నాయకులు అబ్దుల్, షరీఫ్, జయచంద్రారెడ్డి, డి.వి.సుబ్బారెడ్డితోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వార్త విలేకరి సుబ్బరాయుడుకు తీవ్ర గాయాలు



- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని ఆటో
- రిమ్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

కడప క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి మార్గమధ్యలో కడప నగరం తిలక్‌నగర్ బైపాస్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల సుబ్బరాయుడు అనే వార్త విలేకరి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక చలమా ండ్డిపల్లెకు చెందిన సుబ్బరాయుడు వార్త దినపత్రికలో విలేకరిగా పని చేస్తు న్నాడు. ఎప్పటిలాగే మంగళవారం కూడా నగరానికి వెళ్లి తన దినచర్యను ముగించు కొని మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో బయలుదేరాడు. తిలక్‌నగర్‌కు చేరుకునే సరికి గుర్తు తెలియని ఆటో ఢీకొనడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావం అయ్యింది. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని ఆసుపత్రిలో కుటుంబ సభ్యులు, వార్త దినపత్రిక యాజమాన్యం సందర్శించి పరామర్శించారు. సుబ్బరాయుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రిమ్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసఉ్తున్నారు. ప్రమాదానికి గురైన వాహనం సంబంధించి సీసీ పుటేజీలు, ఇతరత్రా వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## చదివేవాండ్లపల్లె విద్యార్థులకు భద్రత కరవు

– పాముకాటుకు విద్యార్థి గురైనా స్పందించిన ప్రధానోపాధ్యాయుడు

కలికిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న చదివేవాండ్లపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాను రాను విద్యార్థులకు భద్రత కరువైంది. దీంతో పాఠశాలలకు విద్యార్థులను పంపేందుకు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయాలని ఎంతో మహోన్నతాశయంతో చదివేవాండ్లపల్లెలో ప్రధానోపాధ్యాయుడి నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వ ఆశయం నీరు గారుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలకు నాడు నేడు కింద రూ.50లక్షలు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం. పాఠశాలలో 330 మంది విద్యార్థులున్నారు. వారిలో 80 మంది విద్యార్థినిలు ఉన్నారు. పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులుండగా వవారిలో 7 మంది మహిళా టీచర్లున్నారు. పాఠశాల ఆవరణంలో మరుగదొడ్డి నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణంలో రాళ్లతో నిండి పారిశుద్ధ్యయం మరీ అధ్వానంగా మారింది. దీంతో ఇటీవల 7వ తరగతి విద్యార్థి సంతోష్ (మూగ) మూత్రవిసర్జనకు పోవడంతో రాళ్లలో నుంచి పాము వచ్చి ఆ విద్యార్థినిని కాటు వేసింది. హుటాహుటిన ఉపాధ్యాయులు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు సకాలంలో చేయించడంతో గండం తప్పింది. ఇటీవల మండల సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని ఎంఈవో కరీముల్లా దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చారు. దీంతో ఎంఈవో పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సంపత్‌ను ఆదేశించారు. అయినా ప్రధానోపాధ్యాయుడు స్పందించిన దాఖలాలు లేవు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

## పోలీసులకు శిక్షణ కార్యక్రమం



కలికిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఏపీలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోలీసులు అనుసరించాల్సిన అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో మంగళవారం అన్నమయ్య జిల్లా డీఎస్పీ మహబూబ్ బాషా పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 324, 325పై అలాగే ప్లెక్సీల సైజుల ఏర్పాటుపై, గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై బూతుల వద్ద తీసుకోవాల్సిన బందోబస్తు చర్యలపై పలు అంశాలపై డీఎస్పీ పీలేరు నియోజకవర్గంలోని ఆరు పోలీసు స్టేషన్లలోని కానిస్టేబుళ్లు, ఎస్సై, సీఐలకు, సంబంధిత సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం బుధవారం కూడా జరుగుతుందని కలికిరి సీఐ ఆర్.మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు, వాల్మీకిపురం, కలకడ, కలికిరి సీఐ, కేవీ పల్లి గుర్రంకొండ, కలకడ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబును సీఎం చేయడానికి కలిసికట్టుగా పని చేద్దాం

– తెదేపా అభ్యర్థి జయచంద్రారెడ్డి



బి.కొత్తకోట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపాకు పూర్వ వైభవం తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేయడానికి అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా పని చేద్దామని తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి కోరారు. మంగళవారం బి.కొత్తకోటలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ ఆహ్వానం మేరకు జయచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బేషజాలకు వెళ్లకుండా టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెదేపా క్రమశిక్షణకు మారుపేరని అందుకు అనుగుణంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ అరాచక వైకాపా పాలనలో ఐదేళ్లుగా పడిన ఇబ్బందులు తొలగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు విజన్ కలిగిన చంద్రబాబునాయుడు ఆదేశాలు తూచా తప్పక పాటించాలన్నారు. ప్రతి కార్యకర్త తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభ్యర్థి జయచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా నాయకులు అడ్డగోలుగా అన్ని వనరులను నిలువు దోపిడీ చేశారని మరోసారి అవకాశం ఇస్తే ఇక ఏమీ ఉండదని వచ్చే ఎన్నికల్లో తెదేపాను రికార్డు మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అంతకు ముందు జయచంద్రారెడ్డి బి.కొత్తకోటలోని టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఎన్నికల్లో తనకు సహకరించాలని భవిష్యత్తులో మీ కష్టనష్టాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తోటివారితో సోదరభావంతో మెలగాలి

– ధార్మికవేత్త మహమ్మద్ యాకూబ్‌జామయి



వేంపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః

సమాజంలో తోటివారితో సోదరభావంతో మెలగాలని ధార్మికవేత్త మహమ్మద్ యాకూబ్‌జామయి అన్నారు. వేంపల్లెలోని మస్జిదే కూడా నందు మంగళవారం ఏర్పాటు చేసిన ధార్మిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖురాన్‌లో మానవ జీవనానికి మార్గనిర్దేశకాలైన ఎన్నో విషయాలు పొందు పరిచారన్నారు. వీటిని ఆచరించడం ద్వారా క్రమశిక్షణ, దైవస్మరణ, విదేయత, ఆరోగ్యపరమైన జీవనం లభిస్తుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తోటివారితో సోదరభావంతో మెలిగినప్పుడు సమాజ సంస్కరణ సాద్యపడుతుందన్నారు. ఖురాన్ ధర్మసూత్రాలను ఆచరిస్తూ సర్వజీవన వికాసానికి కృషి చేయడమే ప్రతి ముస్లిం లక్ష్యం కావాలన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలనిల కోరారు. ఈ కార్యక్రమంలో అబుహురైరా మదని, హనీఫ్ మదని, అబ్దుల్ రహమాన్, బసీర్ అహమ్మద్ జామయి, మసీదు కమిటి సభ్యులు, యువత పాల్గొన్నారు.

## పేదలందరికి ఇండ్లస్థలాలు కేటాయించాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు




మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

ఇంటి స్థలాల కోసం ధరఖాస్తు చేసుకొన్న పేదలందరికి రెవెన్యూ అధికారులు వెంటనే స్థలాలు చూపించాలని రాష్ట్ర మహిళా సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మలు మాట్లాడుతూ కోళ్ళబైలు పంచాయితీలో రోజువారి కూలిపనులు చేసుకొంటూ జీవనం గడుపుతున్న దినసరి కూలీలు ఇంటిపట్టాల కోసం ధరఖాస్తు చేసుకొని ఏడాదైనా ఇంతవరకు రెవెన్యూ రికార్డులు స్థలాలు చూపించలేదన్నారు. ప్రభుత్వం పేదలందరికి ఇండ్లు ఇస్తామని చెబుతున్నా అధికారుల్లో స్పందన లేకపోవడం విశేషంగా ఉందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ పట్టణం చుట్టూ ప్రభుత్వం మిగులుభూములు ఉన్నప్పటికి పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు విఫలం చెందుతున్నారన్నారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్రిసూరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

కాంగ్రెస్, జనసేన నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్, జనసేన నాయకులు పోటాపోటీగా ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం బార్లపల్లెలో ప్రమాదబాధిత కుటుంబాలను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగారపు స్వాతి, గంగారపు వెంకటనరేన్ ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్, తిలక్ వారి కుటుంబాలకు రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల గౌతం, లోకేష్‌కుమార్, రాజారెడ్డి, లవన్న, సరోజ తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్సగ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రూరల్ అధ్యక్షులున వై.సురేంద్రరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, బయ్యారెడ్డిలు పాల్గొన్నారు.

## న్యాయం చేయకపోతే హైవే పనులు అడ్డుకొంటాం

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

రైతులకు న్యాయం చేయకపోతే మదనపల్లె-తిరుపతి హైవే నిర్మాణ పనులను అడ్డుకొంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు తెలిపారు. మంగళవారం రూరల్ మండలం కొత్తవారిపల్లె పంచాయితీ పాలెంకొండ గ్రామంలో రైతుసంఘం నాయకులు క్రిష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయనందు వల్ల రైతులకు అనేక నష్టాలు జరుగుతున్నాయన్నారు. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు సిటిఎం చెరువు వద్దకు పోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈవిషయంపై ఉన్నతాధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. రైతులకు న్యాయం జరగకపోతే హైవే పనులను అడ్డుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, క్రిష్ణమూర్తి, తిరుమల, రమణ, హరి పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకొన్న లక్షలాదిమంది భక్తులు

రెండురోజులు పటు వైభవంగా జరిగిన సిటిఎం జాతర



మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

జిల్లాలోనే తొలి గంగజాతరగా పేరు పొందిన సిటిఎం శ్రీ నల్లవీర గంగాభవాని జాతరను సర్పంచ్ ఆనంద పార్థీసారధి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, మాజీ సర్పంచ్ పారపట్ల సురేంద్రరెడ్డి, పొగాకు వీరప్రతాప్‌ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జాతర నిర్వహించి భక్తుల నుంచి మన్ననలు పొందారు. ఈనెల 26నుంచి 27 మంగళవారం వరకు రెండురోజుల పాటు జాతర వైభవంగా జరిగింది. 28నుంచి మార్చి 3వరకు ఎద్దులపరస జరగనున్నది. సిటిఎం, సిటిఎంక్రాస్, కొత్తవారిపల్లె, పోతబోలు, దుబ్బిగానిపల్లె పంచాయితీల్లోని భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఈ జాతర జరుపుకోవడం ఆనవాయితీగా వస్తొంది. ముఖ్యంగా రాత్రి తిరుణాల, పగలు తిరుణాల, ఎద్దుల పరుషల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ శేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో భక్తులు లక్షలాది మంది అమ్మవారిని దర్శించుకొని సంతోషపడ్డారు. దీంతో భక్తులు, ఇతర నాయకులు అందరూ సర్పంచ్ పార్థసారధిని కొనియాడారు. వైకాపా, టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సిఎంను కలిసిన కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు



మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర కురబ, కురమ సంఘ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు కలిశారు. రెండు రోజుల క్రితం కుప్పంకు విచ్చేసిన ముఖ్యమంత్రిని ఆయన కలసి శాలువతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపిలు కేటాయించి అదే విధంగా కురబ కులానికి మూడు ఎమ్మెల్యే, రెండు ఎంపిలు, రెండు ఎమ్మెల్సీలు వివిధ రకాల కార్పోరేషన్ ఛైర్మెన్‌లుగా కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి రామచంద్రారెడ్డిలు సానుకూలంగా స్పందించారన్నారు.

## శబాష్..నిస్సార్ బయ్యా

రామసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

మదనపల్లె వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్‌ను మండలంలోని ప్రతి ఒక్కరూ శబాష్ నిస్సార్ బయ్యా అంటూ అభినందిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మదనపల్లె రూరల్ మండలంలోని బార్లపల్లె వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం చేస్తూ వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చాతూ ప్రజలకు అందుబాటలో ఉండడంతో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శబాష్ అంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కుప్పం పర్యటనలో ఉన్నా కూడా పర్యటకు పోకుండా ప్రజాసేవే ముఖ్యమని నిస్సార్‌అహ్మద్ ప్రమాద బాధితులను చూస్తూ వారి సేవలో ఉండడంతో పలువురు అభినందిస్తున్నారు. దీంతో ఆయనకు మండలంలో మరింత క్రేజ్ పెరిగిందనే చెప్పవచ్చు.

## వంగవీటి రంగా ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్తాం



పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని రాధా రంగా మిత్రమండలి , ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీవంగవీటి మోహన రంగా అనుచరులు, రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు చెన్నై జనసేన టీం ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని తిరుగు ప్రయాణంలో పీలేరులో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని రంగా అభిమానులు పవన్‌కళ్యాన్ అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ రంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాంమని రంగా అందరవాడు, ఆయనకు కులం మతం లేదు, అన్ని కులాల్లో అభిమానులు ఉన్నందున ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల్లో 2.50 లక్షలు విగ్రహాలు పైగా ఉన్న ఏకైక ప్రజా నాయకులు శ్రీవంగవీటి మోహనరంగా అదే ఆశయాలతో జనసేన అదినేత పవన్‌కళ్యాణ్ అన్ని కులాల వారిని కలుపుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర జనసేన పార్టీకి రాధా రంగా మిత్రమండలి మద్దతు పలుకుతూ రాబోయే ఎన్నికల్లో పొత్తులో భాగంగా పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అభ్యర్థులు ఎవరినైతే కేటాయిస్తారో ఆఅభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని బుల్లెట్ దర్మారావు తెలిపారు. ఈకార్యక్రమానికి నాయకులు రాధా రంగా మిత్రమండలి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కష్ణ ప్రసాద్, అనిల్‌రాయల్, తులసియాదవ్, వెంకన్న, కలప రవి, రంగా పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావం

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః

గురువారం ఉదయం వాల్మీకిపురం బోగంపల్లె వద్ద నుంచి శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ముందు వాల్మీకిపురం మండల కార్యకర్తల సమావేశం ఉదయం 8 గంటలకు వాల్మీకిపురం నందు జరుగును కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరుకావాలసిందిగా కోరారు. గురువారం ఉదయం వాల్మీకిపురంలో వైఎస్సార్‌సీపీ ఆఫీసు నందు ఉదయం 8గంటలకు హాజరుకావాలని వైసీపీ మండల కన్వీనర్ నీళ్ల బాస్కర్ కోరారు.

## ఎంపీ నిధులతో మెటీరియల్ వితరణ



పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః

పీలేరు పట్టణం స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో గల ఆయేషా మసీదుకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సొంత నిధులతో మెటీరియల్ ఉచితంగాపంపిణీ చేసినట్లు ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజనాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదు నిర్మాణానికి 150 బస్తాలు సిమెంటు, ఇసుక, కంకరను అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింమైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేసి ఎంపీ, ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వీరమోహన, నాగార్జున, ఖాదర్‌బాషా, హయత్‌బాషా, అయ్యాసాహెబ్, నజీర్, ఎస్,బాషా, అల్లాబక్షు, అల్తాఫ్‌బాషాలు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి దివ్య యజ్ఞం



కమలాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కమలాపురంలో మార్చి 17 నుంచి 24 వరకు హనుమాన్ గాయత్రి సప్తహం యజ్ఞం కోసం నాంది పలుకుతూ మంగళవారం ఉదయం ఆశ్రమంలో గాయత్రి దివ్య యజ్ఞం ప్రధానాచార్యులు విజయ భాస్కరాచార్యుల వారి ఆధ్వర్యంలో జరిగింది. యజ్ఞంలో 24 గాయత్రి దేవి ఆహుతులు, నవగ్రహ ఆహుతులు, మృత్యుంజయ ఆహుతులు, శాంతి ఆహుతులు వేశారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు సత్సంగం రూపేణ సద్గురు సందేశం అందించి యజ్ఞం అనంతరం భోజన ప్రసాదం అందజేశారు.

## వైసీపీ నుంచి టీడీపీలో 15 కుటుంబాలు



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

తొండూరు పంచాయతీలోని ఉలవపల్లె నుంచి 15 కుటుంబాలు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి పుత్తా తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, మహేంద్రరెడ్డి, సుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, శివారెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు

– హాజరైన రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్



కమలాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కమలాపురం అసెంబ్లీ పరిధిలో ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు మంగళవారం సీఎస్ఎస్‌ఆర్ అండ్ ఎస్ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఒక రోజు శిక్షణ తరగతులను రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే అధికారులు ఈ శిక్షణ తరగతులను అధ్యయనం చేయాలని తెలిపారు. పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణ తరతుల్లో పాల్గొన్నారు. స్థానిక తహసీల్దారు సుబ్రమణ్యం శిక్షణ తరగతుల ఏర్పాట్లు పరిశీలించారు.కార్యక్రమంలో మండలాల్లోని అధికారులు పాల్గొన్నారు.

## కొండారెడ్డి మండల పర్యటన

చక్రాయపేట,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:

వైయస్సార్సీపి మండల ఇంచార్జ్ కొండారెడ్డి మండలంలోని కల్లూరుపల్లి గ్రామంలో ఉండే ఉక్కు సెలవాళ్లపల్లె హరిజవాడ కుప్పం గ్రామంలో వడ్డేపల్లి బలిజపల్లి గ్రామాలలో మంగళవారం వైయస్సార్సీపి మండల ఇంచార్జ్ వైయస్ కొండారెడ్డి పర్యటించారు.ఆయన ప్రతి ఇంతికి వెళ్లి పేదవాడి ప్రభుత్వం కావాలంటే ఒక జగనన్న వలనే సాధ్యమవుతుందని ఆయన వారికి వివరించారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ అబ్దిదారులకు అందుతున్నాయ లేదా వారిని అడిగి తెలుసుకున్నారు మళ్ళీ జగనన్న ప్రభుత్వం రాగానే మరిన్ని పథకాలు అబ్దిదారులకు చేకూరుతాయని చెప్పారు మండలానికి తక్కలపల్లి ఎత్తిపోతుల పథకం నీటిని మండలానికి చెరువులకు అందిస్తే రైతుల మరింత ఉత్సాహంగా ఉంటారని ఆయన రైతులతో కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఓబుల్ రెడ్డి ఎంపీపీ బాలకృష్ణ మాధవి ఆయా గ్రామ వైయస్సార్సీపి నాయకులు సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమావేశానికి తరలిన వైకాపా శ్రేణులు

పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః



తాడేపల్లెగూడెంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కీలక సమావేశానికి పులివెందుల వైకాపా శ్రేణులు తరలివెళ్లారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ విజయమే లక్ష్య ంగా సిద్ధం చేసిన వ్యూహాలను అమలు చేసేందుకు అవలంబించాల్సిన విధివిధానాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, వేముల మండల వైకాపా నాయకులు సాంబశివారెడ్డి, తదితరులు తాడేపల్లెకు తరలివెళ్లారు.

## 20వ వార్డు వాలంటీర్లకు సన్మానం



మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వాలంటీర్లకు వందనం పేరుతో సన్మాన కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా మదనపల్లె పట్టణంలోని త్యాగరాజవీధి 20వ వార్డు సచివాలయంలోని వాలంటీర్లకు మంగళవారం వార్డు ఇన్‌చార్జ్ వినూతాబాయి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మానాన్ని వాలంటీర్లు ఆవుల విశ్వనాథ్, పసుపులేటి కిషోర్‌కుమార్, హబీబుల్లాఖాన్, రాయల్పాడు శిరీష, ఆవుల సరిత, దాసరి ధనమ్మలకు మిత్ర అవర్డు పేరుతో సత్కరించారు. ఈ సందర్భంగా వినూతాబాయి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు,ఇతర పథకాలను నిస్వార్థంగా ఇంటింటికి తిరిగి తెలియపరచి, అర్హులకు పథకాలు అందేల ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న వాలంటీర్లను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వాలంటీర్లతో పాటు గృహసారధులు సాయిప్రసాద్, షాఖీర్‌ఖాన్, సచివాలయ ఉద్యోగులు రేఖ, అంజాద్‌అలీ, ఉషోదయి, ఆయేషా, యోగేష్‌కుమార్, హరిబాబు, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించింది టీడీపీనే

తెదేపా అధికారంలోకి రాగానే రాష్ట్రంలోనే రైతులకు పెద్దపీఠ

తెదేపా గెలుపే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః

రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంటే కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందని రైతు కుటుంబాలపై అప్పులు ఏకంగా దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేకవానికాలువ, బోడుమల్లువారిపల్లె, మొరవవడ్డిపల్లె, కాలనీ, ఎల్లంపల్లె కోటిగారిపల్లె, గాండ్లపల్లె పలుగ్రామాలలో రైతులు తమ సమస్యలు విన్నవించారు. తెదేపా ప్రవేశపెట్టిన పథకాలతో ఇంటింటా వివరిస్తూ కరపత్రాలను పంచారు. అనంతరం బోడుమల్లువారిపల్లెలో తెదేపా-జనసేన నేతలతో కలిసి తెదేపా జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల అధికారంలో ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు వేలకు పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ప్రతి ఏటా రైతుకు ఇస్తామన్న 13500 జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక చివరకు రూ.7500లు సరి పెట్టాడని ప్రతి రైతుకు ఐదేళ్లుగా రూ.30వేలు ముంచాడని వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగంలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్



అందించారని, దాన్ని తీసేసి జగన్‌రెడ్డి మోటార్లకు మీటర్లు పెట్టడానికి సిద్దమైయ్యారని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం చేస్తూ వ్యవసాయం రంగం సంక్షోభంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా రైతుకు రూ.20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ అన్ని విధాలుగా ఆదుకోవడానికి తెదేపా సిద్దంగా ఉందన్నారు.

## నిత్యపూజ కోనకు మహాశివరాత్రి 90 బస్సులు ఏర్పాటు

### కడప డిపో మేనేజర్ కే.దిలేశ్వరరావు

**సిద్ధవటం.ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**



సిద్ధవటం మండలం లోని పంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల్ల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజ కోనకు మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా స్వామి వారిని సందర్శించే భక్తుల సౌకార్యర్థం కడప ఆర్టీసీ బస్టాండ్ నుంచి నిత్యపూజ కోనకు 80 బస్సుల నుంచి 90 బస్సులు నడుపుతున్నామని కడప ఆర్టీసఅ డిపో మేనేజర్ కే.దిలేశ్వరరావు తెలిపారు.సిద్ధవటం గ్రామ శివారులోని ఈద్గా మైదానాన్ని సోమవారం ఆయన మాట్లాడుతూ శివరాత్రి మహోత్సవాల్లో భక్తులు సిద్ధవటం నుంచి నిత్యపూజ కోనకు వెళ్లేందుకు ఈద్గా మైదానం వద్ద బస్సులు సిద్ధంగా ఉంచడం జరుగుతుందన్నారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ పట్టా పొందిన మాలేపాటి సుకీర్తిని అభినందించిన ఆర్యవైశ్య నాయకులు



**బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని డాక్టర్ పట్టాను మాజీమంత్రి నారాయణ చేతుల మీదుగా అందుకున్న బద్వేలుకు చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్ కుమార్తె మాలేపాటి వెంకటసుకీర్తిని మంగళవారం ఆర్యవైశ్య స్టేట్ మహాసభ లీగల్ సెల్ అడ్వయిజర్ పీవీఎన్. ప్రసాద్, వైవీయూ ఈసీ మెంబర్ కే.సి.సుబ్బారావు, ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ.సుబ్బారావు, ఏపీ వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీ చెవుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చంద్రశేఖర్, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, ప్రముఖ రైస్‌మిల్లు యజమాని కె. ప్రసాద్, డాక్టర్ కోట సుమన్‌తో పాటు వాసవి-వనితా క్లబ్ సభ్యులు పలువురు సుకీర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పట్టా పొందిన సుకీర్తి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తనను చదివించారని, వారు చదివించిన చదువుకు సార్థకత చేకూరేలా తాను వైద్యసేవలందించి వారికి మంచి పేరు తీసుకువస్తానన్నారు. బద్వేలు ప్రాంతంలో నిరుపేద ప్రజలకు తాము వైద్యసేవలందించి తనవంతు సేవ చేస్తానన్నారు.

**డాక్టర్ పట్టా అందుకున్న షేక్ షాహిద్ అఫ్రిద్ :** బద్వేలు పట్టణంలోని మసీదు కాంప్లెక్స్‌లోని అఫ్రిదీ జ్యువెలర్స్ యజమాని షేక్ మహబూబ్ బాష కుమారుడు షేక్ షాహిద్ అఫ్రిదీ నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని డాక్టర్ పట్టాను తీసుకున్న అఫ్రిద్‌ను పలువురు ముస్లిం పెద్దలు, బంగారు దుకాణ వ్యాపారులు ప్రత్యేకంగా అభినందించారు.

## 40 కుటుంబాలు టీడీపీలో చేరిక

**జమ్మలమడుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు కందువా కప్పి తెదేపాలోకి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బడిగించల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్, సత్య శ్రీనివాసులు, రమణ, వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటరమణ, చౌడప్ప, వెంకటరమణ, చిన్న రంగడు, పెద్ద వెంకటేష్‌లు, చిన్న సుబ్బరాయుడు, ఉపేంద్ర, సుబ్బరాయుడు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మునిశేఖర్, వెంకటేష్, వెంకటరమణ, రాఘవ, చంద్రశేఖర్, వెంకటేష్, శ్రీనివాసులు, శీను, సుబ్బయ్య, విశ్వనాథ్, రామకృష్ణ, సుబ్బయ్య, రంగనాథ్ తదితర కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్ జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో పూల్ క్యాంపస్ ఎంపికలు

**ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా మంగళవారం ఏపీ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ అకాడమీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏపీ ప్రభుత్వం తరుపున టెక్ మహీంద్రా కంపెనీ వారు బీపీవో ఉద్యోగాల కోసం నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు కడప జిల్లా వ్యాప్తంగా 357 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ పాండురంగన్ రవి తెలిపారు. ఏపీఐటీఏ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూ ముగిసే సరికి 57మంది ఎంపికైనట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి 2.2 నుంచి 3.2 లక్షలు ప్యాకేజీ ఉంటుందని టీపీవో రఫీ తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు అభినందించారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహం తనిఖీ

**కడప లీగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని మరియు ప్రభుత్వ పరిశీలన గృహాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అందుతున్న వసతి, సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ మరియు పిల్లలు పాల్గొన్నారు.

### బాలుర వసతి గృహంలో సెన్సిటైజేషన్ కార్యక్రమం

నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువైనల్ జస్టిస్ చట్టం, న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థపై ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరించారు. పిల్లల కేసులపై వచ్చిన తల్లిదండ్రులకు బంధువులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జువైనల్ జస్టిస్ బోర్డు జడ్జి జె.నందిని, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు, జువైనల్ జస్టిస్ బోర్డు మెంబర్లు నరసమ్మ, సుమిత్ర, పోలీసు స్టేషన్ల వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్, వవైద్యాధికారి,పిల్లలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు కడప జిల్లా పోలీసు శాఖ సర్వన్నద్ధం

**కడప క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా సిబ్బందికి ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. సిబ్బందికి వజ్ర వాహన వినియోగం, లాఠీ డ్రిల్, గ్యాస్ గన్‌తో గ్యాస్ షెల్స్ వినియోగం తదితర అంశాల్లో తర్ఫీదు ఇచ్చామన్నారు. అల్లరిమూకలు, సంఘ విద్రోహ శక్తుల ఆట కటిటస్తామని పోలీసులు తెలిపారు. ఎన్నికలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమం రూపొందించినందుకు ఎస్పీకి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపాలో చేరిన డీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్

**పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః**



దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డీబీఎస్ఎఫ్) ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుద్దే భాను ప్రకాష్ మంగళవారం తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. జాతీయనేత భాను ప్రకాష్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. భాను స్వగ్రామమైన బోడుమల్లువారిపల్లెలో మంగళవారం జరిగిన బాబుషూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈసందర్భంగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రత్యేక హోదాతో ఉద్యోగాల వెల్లువ వంటి మోసపూరిత హామీలు ఇచ్చి తమను మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి అసలు స్వభావాన్ని రాష్ట్రంలోని యువత గ్రహించిందన్నారు. జగన్‌పై కోపాన్ని పట్టభద్రులు విద్యావంతులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే రుచి చూపించారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో యువత జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపుతారన్నారు. విద్యార్థుల సమస్యలపై గత పదేళ్లుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న భాను ప్రకాష్ తెదేపాలో చేరడం శుభపరిణామని ఆయన రాకతో తమ పార్టీకి యువతలో ఎటువంటి ఇమేజ్‌ఉందో స్పష్టం అవుతుందన్నారు. భాను సేవలను పార్టీ అభివద్ధి కోసం ఉపయోగించుకుంటామన్నారు.భాను ప్రకాష్ మాట్లాడుతూ యువత సర్వతోముఖాభివద్ధికి చంద్రబాబునాయుడు అంకితభావం, నారాలోకేష్ నాయకత్వం, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పోరాట పటిమను చూసి వారి అడుగులో అడుగు వేయాలని నిర్ణయించుకుని తెదేపాలో చేరినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో తెదేపా విధానాలను పెద్దఎత్తున వివరించి యువతను చైతన్యవంతుల్ని చేస్తానన్నారు.

## వైభవంగా శ్రీరంగనాథస్వామి కల్యాణం

### - నేడు కన్నుల పండుగలా సాగనున్న రథోత్సవం



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

పులివెందులలోని పూలంగళ్ల సర్కిల్‌లో శ్రీరంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కల్యాణ వేడుకను వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. స్వామి కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. చల్లా రమేష్‌బాబు, సుధ దంపతులు రూ.80వేలు విలువచేసే తిరునామం బహూకరించగా స్వామివారికి అలంకరించారు. సతీ, సమేతుడైన శ్రీరంగనాథస్వామి ఉత్సవ మూర్తులను బుధవారం రథంలో కూర్చోబెట్టి రథోత్సవం నిర్వహించనున్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

**వేంపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



వేంపల్లె మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి సూచించారు. వేంపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ లక్ష్మిగాయత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావ్యవస్థలో నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్ఆర్‌సీపీదే అన్నారు. శాఖలవారిగా సమీక్ష నిర్వహించారు. ఈవోఆర్డీ మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

### - జిల్లా కలెక్టరు విజయరామరాజు

**పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



పులివెందుల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని మెడికల్‌కాలేజి, సెంట్రల్ బోలేవార్డు, మినీ సెక్రటేరియట్, వైఎస్ జగన్ కాంప్లెక్స్, తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8, 9 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉంటుందని, అంతలోపల పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో పాడా ప్రత్యేకాధికారి అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తహసీల్దారు రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేనుండి అండర్ రోడ్డు వేయాలని గ్రామస్తుల ధర్నా

**మైదుకూరు పిబ్రవరి 27, ప్రభాతవార్త:**



మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని గడ్డమాలవాడ వెలుపల నిర్మాణంలో ఉన్న బైపాస్ హైవేనుండి తమ పోలాలకు వెళ్లేందుకు అండర్ రోడ్డు ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు డిమాండు చేస్తూ రోడ్డు పనులు చేయకుండా అడ్డుకున్నారు.రహదారికి అటు వైపుల తమ పోలాలు ఉన్నాయని రోడ్డు అడ్డుగా వేయడం వలన తమ పోలాలకు వేళ్లేందుకు అవకాశం ఉండదని అలాంటప్పుడు మాకు వ్యవసాయం చేసుకునేందుకు ఏ విధంగా పోలం దగ్గరకు వేళ్లాలో చేప్పాలని డిమాండు చేశారు. తమకు అండర్‌రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన తర్వాత పనులు చేపట్టాలని అలాగే ఉన్నతాదికారులు చొరవ తీసుకుని రోడ్డు వేసేల కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.

## 370 మంది వైద్య పరీక్షలు



**దువ్వూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం కింద వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 370 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు హేమలత, నాగయ్య, శ్రీలలితలు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చి రోగులకు రక్తపరీక్షలు, ఈసీజీ తదితర పరీక్షలు చేశామన్నారు. కంటి వైద్య సహాయకుడు చంద్రమౌళీ ఆధ్వర్యంలో 24 మందికి పరీక్షలు చేసి వారిలో 20 మందికి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శివప్రసాద్, వైద్యసిబ్బంది రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ బుక్ రికార్డులో చేరిన బీపీఎస్ స్కూల్ విద్యార్థులు

### ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : విద్యార్థులను అభినందించిన డాక్టర్ గోపాలక్రిష్ణయ్య, డాక్టర్ సుమన్

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి చిన్న వయసునుంచే కష్టపడి చదువుకుని అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే దిశలో ముందుకు పోయినపుడే వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని వీజీకే హాస్పిటల్ డాక్టర్ గోపాల క్రిష్ణయ్య, సంజీవని హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్, డాక్టర్ వైవి. సరస్వతి లు అన్నారు. గత నెల 28వ తేది హైదరాబాదులో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యంలో భాగంగా శివ పంచాక్షరికి కూచిపూడి నృత్యం నందు రాష్ట్రస్థాయిలో ఒకేసారి 300 మంది విద్యార్థులు, నాట్య కళాకారులు పాల్గొన్నారు. వీరిలో బద్వేలు పబ్లిక్ స్కూల్ పాఠశాల నుంచి కొందరు విద్యార్థులు వెంకట సహస్ర, తులసి ప్రణవి, మనస్వినితో పాటు మరికొందరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు మరియు సౌత్ ఇండియన్ ఆర్ట్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించిన విద్యార్థులను మంగళవారం బద్వేలు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ గోపాల క్రిష్ణయ్య, డాక్టర్ కోట సుమన్, డాక్టర్ వైవి. సరస్వతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, తిరుపతి,నెల్లూరు లాంటి నగరాలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బద్వేలు పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే కాకుండా విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో మంచిగా రాణించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులోకి బద్వేలు విద్యార్థులు ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఒక డాక్టర్‌గా ప్రజలకు క్రాంతి కుమార్ ప్రజలకు వైద్యసేవలందిస్తూ బద్వేలు ప్రాంతంలో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవుకోవాలనే ఉద్యేంతో బద్వేలు పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థి చిన్నవయసు నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అపుడే గురువులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. అనంతరం సైన్స్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో బద్వేలు పబ్లిక్ స్కూల్‌లో 34 మంది విద్యార్థులకు బంగారు పథకాలు సాధించిన వారిని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ క్రాంతికుమార్,డాక్టర్ సోమేసుల దివ్యశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్‌బాష, పలువురు డాక్టర్ల చేతుల మీదుగా విద్యార్తులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందించి అబినందించారు. పాఠశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో ముందుకు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కరస్పాండెంట్, పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్లను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.

## బీఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్



**పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః**

2024 ఎన్నికల్లో బీఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఫారం-6, ఫారం-7, ఫారం-8 వచ్చిన క్లెయిమ్స్‌లలో సవరణలు చేసి స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్‌బాషా, ఎన్నికల డీటీ, సుబ్రమణ్యం, బీఎల్‌ఓలు పాల్గొన్నారు. కేవి.పల్లె, ఓట్లు నమోదు పట్ల అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ అన్నారు. స్థానిక తహశీల్దరు కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితాపై బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల తొలగింపులో తగిన దవపత్రాలను జతచేసి తొలగించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలు జరిగిన బీఎల్‌ఓలు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ ఎన్నికల అదికారి రమా, తహశీల్దారు నయాజ్‌అహ్మద్, ఎంపీడీఓ రెడ్డెయ్య, ఆర్ఐ భార్గవి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలి

### - డిఎంహెచ్ఒకు వినతి



**రాయచోటి, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో జిఒ ఆర్డి నెం. 1207 ద్వారా నియామకాలు పొందిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలని మంగళవారం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. కొండయ్యను ఏపి డిఎస్‌సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రామయ్యలు కలిసి వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని జిఒ ఎంఎస్ నెంబర్ 114 విడుదల చేసి రెగ్యులైజేషన్ ప్రక్రియ కోసం శాఖల వారీగా 10,117 మందిని అర్హులుగా గజిట్ నోటిఫికేషన్ ఇచ్చి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ నందు 3268 మందిని అర్హులుగా వివిధ కేడర్ల ఉద్యోగుల రెగ్యులైజేషన్ కోసం మార్గదర్శకాలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల వారి వివరాలను నిధి, ఎపిసిఎఫ్ ఎస్ఎస్ఇన్ పోర్టల్ ద్వారా నమోదు చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంకు, సంబంధిత జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుతం అన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు జిఒ ఆర్డీ నెం. 1207 కింద రిక్రూట్ అయిన 966 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) ఉద్యోగులను నమోదు చేసుకోలేదని వారు తెలిపారు. 2002 డిఎస్సీ ద్వారా 2003, 2006లో 10వ తరగతి మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్ ట్రెనింగ్ కోర్సు అర్హతతో హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులను కోర్టు ఉత్తర్వులు మేరకు రిక్రూట్ చేయడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. మరల 10వ క్లాస్ అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించడం జరిగిందని వారు తెలిపారు. గౌరవ సుప్రీం కోర్టు రిక్రూట్‌మెంట్ రిఫ్రెష్ చేసి జిఒ 273 ప్రకారం మిగిలిన ఇంటర్, 10వ తరగతి వారిని కొనసాగించామన్నారని తెలిపారు. కానీ ప్రభుత్వం దాదాపు 1200 మందిని తొలగించారని, ఇందిరా పార్కులో ధర్నా 455 రోజులు ఇందిరా పార్కులో ధర్నాలు నిర్వహించగా అందరినీ విధుల్లో తీసుకునే విధంగా జిఒ 1207 ద్వారా తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని అప్పటి నుంచి ఉద్యోగాల్లో కొనసాగుతున్నామని తెలిపారు. ఎటువంటి సమస్య లేని వారిని నిలుపుదల చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీరిని రెగ్యులైజేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతి పత్రం సమర్పించారు.

## జయహో బిసి సభను విజయవంతం చేయండి

### - మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి



**రాయచోటిటౌన్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**

రాయచోటి ఒలంపియాడ్ స్కూల్ గ్రౌండ్ నందు బుధవారం ఉదయం 10 గంటలకు జరుగు జయహో బిసి సభను విజయవంతం చేయాలని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ బిసి డిక్లరేషన్ బిసి అభ్యున్నతికి చేసిన కృషి తదితర అంశాలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాయచోటి నియోజకవర్గం నుంచి బిసి సోదరులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభ జరుగు స్థలాన్ని కార్యకర్తలతో వెళ్లి పరిశీలించారు.

## మహిళ మృతి

**దువ్వూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం రాత్రి బస్సు లోపల కింద పడి మహిళ మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. నంద్యాల జిల్లా రైతు నగరం చెందిన పార్వతి, కాశయ్యలు బెంగళూరు వెల్లేందుకు ట్రావెల్స్ బస్సులో ప్రయాణించారు. బస్సు దువ్వూరు వద్దకు రాగా దువ్వూరు-ప్రొద్దుటూరు రోడ్డులో మరమ్మతులు జరుగుతుండగా ఆ బస్సు కేసీ కాల్వ కట్ట వెంబడి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా పార్వతి అనే మహిళ బస్సులో కింద పడింది. పార్వతి బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో స్లీపర్‌లో నిద్రిస్తున్నది. కాల్వ పక్కన బస్సు వెళ్తుం డడంతో ఊగిసలాటకు కింద పడింది. తోటి ప్రయాణికులు గుర్తించి గాయాలైన పార్వతిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త కాశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు.

## టెండర్ దక్కించుకున్న రాసనేని రాణి

**చక్రాయపేట ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఈరోజు జరిగిన వేలం పాటలో కొబ్బరి చిప్పలకు 14,20,516 రూపాయలకు జ్ఞానేశ్వర్ నాయుడు,నిత్యాన్నదానం కూరగాయలకు రాసనేని రాణి టెండర్ దక్కించుకున్నారు. తలనీలాలకు సరైన ధర రాకపోవడంతో పాట నిలుపుదలచేసి వాయిదా వేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి,చైర్మన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు. గండి ఆంజనేయ స్వామి సన్నిధిలో కొబ్బరి చిప్పలు వేలంపాట.మండలంలోని మారెళ్ళ మడక గ్రామంలో ఉందు పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు మంగళదారం కొబ్బరికాయల నిత్య అన్నదానం సరుకులు కూరగాయలు వేలంపాట నిర్వహించారు కొబ్బరి చిప్పల వేలంపాటలో జ్ఞానేశ్వర్ నాయుడు 14,20,516 రూపాయలకు వేలంపాట దక్కించుకున్నట్లు ఆలయ ఈవో ముకుందా రెడ్డి తెలిపారు అలాగే నిత్య అన్నదాన కార్యక్రమానికి నిర్వహించే కూరగాయలు వేలంపాట కూడా రాసినేని రాణి టెండర్లు దక్కించుకున్నారు. తలనీలాలు సరైన ధర రాకపోవడంతో వాటిని వాయిదా వేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావలి కృష్ణ తేజ ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటి, ఎంసిఎంసి కమిటీలు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తాయి

### - మాస్టర్ ట్రెనర్ గుర్రప్ప

**రాయచోటి, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :**



ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటి, ఎంసి ఎంసి కమిటీలు ఎన్నికల్లో కీలకపాత్ర పోషిస్తాయని మాస్టర్ ట్రెనర్ గుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్ నందు ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటి, ఎంసి ఎంసి కమిటీలలో పని చేయబోయే అధికారులు, సిబ్బందికి నోడల్ అధికారి (శిక్షణ) ధనలక్ష్మి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కడప జిల్లా కో ఆపరేటీవ్ అధికారిగా ఉన్న గుర్రప్ప మాస్టర్ ట్రెనర్‌గా అన్నమయ్య జిల్లాకు వచ్చి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల ఖర్చు యొక్క ఖర్చులను నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసి ఎంసి కమిటి గురించి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలను తమ ప్రచారాలకు వాడుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో మీడియాను పర్యవేక్షించి స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ఎంసి ఎంసి కమిటి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి నాగరాజు, జిల్లా కో ఆపరేటీవ్ ఆడిటర్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆడిట్ అధికారులు, సమాచార, పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో ఫ్రీ హోల్డ్ పట్టాల పంపిణీ



**గాలివీడు, ఫిబ్రవరి 27(ప్రభాతవార్త):**

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ సచివాలయంలో అసైన్డ్ భూములు ఫ్రీ హోల్డ్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ దీప్తి, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, వీఆర్ఓ రాఘవ, పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, గ్రామ వైసీపీ నాయకుల సమక్షంలో మంగళవారం ఫ్రీ హోల్డ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కు లు లేని రైతులకు నిరుపేదలకు ఫ్రీ హోల్డ్ భూపంపిణీతో శాశ్వత ప్రయోజనం కలిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు భూపంపిణీపై చొరవ చూపలేదని 2004-2009 కాలంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని తరువాత ఒక ఏడాది భూపట్టాల పంపిణీ జరిగిందని తరువాత పంపిణీ జరగలేదన్నారు. కానీ ఇపు డు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, కృషితో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంకటాద్రి, బ్రహ్మో నందరెడ్డి, వైసీపీ యువ నాయకుడు దాసరి మధుసూదన్‌రెడ్డి, వైసీపీ నాయకులు బట్టి రమణ, రెడ్డప్పనాయుడు, తుర్లు గోపాల్, అన్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితర గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, లబ్దిదారులు, వలం టీర్లు, గ్రామ సచివాలయం సిబ్బంది